GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
మంగళవారం 3-06-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## మన దేశం మన రాష్ట్రం మనమందరం ఒకటే

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- తరాలకు చాటి చెప్పడానికి జెండా పండుగలు చేయాలి
- ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- రైతులు బాగుంటేనే సమాజం బాగుంటుంది
- ప్రతి ఎకరాకు నీరు అందిస్తాం
- ఉచిత విత్తన సంచులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే
- పేద ప్రజలకు ఉపయోగపడేలా ఇళ్ల నిర్మాణాలు ఉండాలి
- ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన
- లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేసిన ఎమ్మెల్యే



5లో



## తెలంగాణ రైజింగ్ -2047 విజన్‌తో
# ప్రజాప్రభుత్వం ముందుకు...!

- వికారాబాద్ జిల్లాలో ఉచిత ప్రయాణం రూ.3 కోట్ల 19లక్షల మహిళలకు ఆదా..!
- వికారాబాద్,పరిగిలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు...!
- జిల్లావ్యాప్తంగా నేను సైతం ద్వారా 6,941 సీసీ టివిల ఏర్పాటు...!
- భూ వివాదాలు లేని తెలంగాణే లక్ష్యంగా భూ భారతి చట్టం అమలు...!
- తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్...!
- కలెక్టర్ కార్యాలయంలోని తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో జాతీయ జెండా ఎగురవేసిన స్పీకర్...!



2లో

క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:

ప్రజా సంక్షేమ కోసం ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఈ సంవత్సరన్నర కాలంలో అనేక ప్రతిష్టాత్మక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, సామాజిక వర్గాల ప్రజల ఆకాంక్షలకు

## వచ్చే రెండ్రోజులు వర్షాలు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సోమవారం నగరంలో పలు చోట్ల తేలికపాటి జల్లులు కురిశాయి. అల్లాపూర్, బాలానగర్, కూకట్‌పల్లి, నేరెడుమెట్, చర్లపల్లి, కుషాయిగూడ తదితర ప్రాంతాల్లో తేలికపాటి వాన కురిసింది. మరోవైపు ఉష్ణోగ్రతలు స్వల్పంగా పెరిగాయి. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 32.8 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రతలు 24.4డిగ్రీలు, గాలిలో తేమ 61శాతంగా నమోదైనట్లు అధికారులు తెలిపారు. కాగా కిందిస్థాయి గాలుల ప్రభావంతో రాగల 2 రోజులు పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశమున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.

# తెలంగాణ రైజింగ్ –2047 విజన్‌తో ప్రజాప్రభుత్వం ముందుకు...!

(మొదటి పేజీ తరువాయి)



అనుగుణంగా గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ సమగ్రాభివృద్ధిని సాధిస్తూ తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోంది అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంతో పాటు ప్రపంచ స్థాయిలో అగ్ర స్థానంలో నిలిపేందుకు తెలంగాణ రైజింగ్–2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్–2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు ఇటీవల జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారన్నారు. తెలంగాణ రైజింగ్–2047 విజన్ లో నాలుగు కీలక అంశాల్లో సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందని, ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది. ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందిని, అందుకే రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని ఆయన తెలిపారు. సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళల సర్వతోముఖాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలూ తీసుకొంటోందని , మహిళలు ఆర్థిక స్వావలంబన పొందేందుకు ప్రభుత్వం 'ఇందిరా మహిళా శక్తి మిషన్' పాలసీని ఆవిష్కరించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని కోటి మంది స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని, వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రాష్ట్రంలో రూ.21వేల కోట్లకు పైగా వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిందని, మన జిల్లాలో ఇప్పటి వరకు రూ.20 కోట్ల 37 లక్షల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మొదటగా మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలోని మహిళలు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం వల్ల రాష్ట్రంలో మహిళలు ఎక్కడి నుంచి ఎక్కడికైనా, ఎన్నిసార్లయినా ఉచితంగా ప్రయాణించడం ద్వారా కోట్లాది రూపాయలు ఆదా చేయగలుగుతున్నారని ఆయన అన్నారు. మన జిల్లాలో ఉచిత ప్రయాణం ద్వారా మహిళలు రూ.3 కోట్ల 19 లక్షలు ఆదా చేసుకోవడం జరిగిందని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద గృహిణులకు రూ.500 లకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేయడం జరుగుతోంది. ఈ పథకం వల్ల రాష్ట్రంలో 43 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతోందన్నారు. మన జిల్లాలో 1 లక్ష 19 వేల 735 కుటుంబాలకు ప్రయోజనం చేకూరిందని తెలిపారు. గృహ జ్యోతి పథకం కింద రాష్ట్రంలోని నిరుపేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని ఈ పథకం కింద రాష్ట్రంలో 50 లక్షల కుటుంబాలు లబ్ధిపొందుతున్నాయని, ఈ పథకానికి సబ్సిడీ కింద 2024 మార్చి నుంచి ఏప్రిల్ 2025 వరకు ప్రభుత్వం 2 వేల 115 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. మన జిల్లాలో 9 కోట్ల 8 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ సొంత ఇల్లు లేని వారు ఉండరాదన్న లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు పరుస్తున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాలలోని చెంచులకు 10 వేల గృహాలు కేటాయించి, రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే పలు గృహాల నిర్మాణం కొనసాగుతున్నాయన్నారు. కొంత మందికి తొలిదశ చెల్లింపులు కూడా చేశారు. నిర్మాణ దశలను బట్టి మే 20వ తేదీ వరకు రాష్ట్రంలో 5364 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు 53 కోట్ల 64 లక్షల రూపాయలను నేరుగా వారి ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. కేటాయించిన గృహాలలో 20,104 ఇళ్ల నిర్మాణం ప్రారంభయిందని, మన జిల్లాలో ఇప్పటి వరకు 5 వేల 214 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. నిర్మాణ దశలను బట్టి ఇప్పటి వరకు రూ.92 లక్షల రూపాయలను లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. యువ వికాసం పథకంతో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తూ వారి అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు కల్పిస్తుంది. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నాం అన్నారు. కార్యక్రమం అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే నిర్వహించిన నృత్య కార్యక్రమాలను సభాపతి తిలకించారు. అదేవిధంగా అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించిన ఆయన జిల్లాకు చెందిన అమరవీరుల కుటుంబాలను సన్మానించారు. అంతకుముందు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై వివిధ శాఖల నిర్వహించిన ప్రదర్శన స్టాళ్లను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి వీక్షించారు. తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకల్లో పరిగి, తాండూర్ శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా అదనపు ఎస్పీ హనుమంతరావు, ఆర్డీవో వాసు చంద్ర, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.

**మహబూబ్ నగర్ :**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2, 2025న జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ శాఖ సేవలను గురించి ప్రసంగించారు. "తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో పోలీస్ శాఖ కీలక భూమిక పోషిస్తోంది. ప్రజల రక్షణ మరియు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల కృషి ప్రశంసనీయమైనది. పోలీస్ సిబ్బంది నిష్టతో, క్రమశిక్షణతో సేవలందించాలి," అని పేర్కొన్నారు. "తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ప్రతి ఒక్కరికీ గర్వకారణం. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, న్యాయం, సమానత్వం, భద్రత కోసం జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తోంది. పోలీస్ సిబ్బంది క్రమశిక్షణతో సేవలందిస్తూ ప్రజల అభిమానం గెలుచుకుంటున్నారు," అని తెలిపారు.

## జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి**

జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పోలీసుల వందనం స్వీకరించి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, కమీషనర్ ఆర్.వి.కర్ణన్ లతో కలిసి జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ లు స్నేహ శబరిష్, రఘు ప్రసాద్, వేణుగోపాల్, సుభద్ర దేవి, నళిని పద్మావతి, గీతా రాధిక, యాదగిరి రావు, అశోక్ సామ్రాట్, సిసిపి శ్రీనివాస్, సిఈ సహదేవ్ రత్నాకర్, అడిషనల్ సిసిపి లు వెంకన్న, ప్రదీప్, ఈవిడిఎం అడిషనల్ ఎస్.పి శ్రీనివాస్, ఏ సి పి సుదర్శన్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మావతి, మహేష్ కులకర్ణి, సిటిఓ శ్రీనివాస్, అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఓ.ఎస్ డి అనురాధ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు, స్వాతంత్ర సమరయోధులకు, తెలంగాణ ఉద్యమకారులకు, కార్పొరేటర్లకు,ఇతర ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ పోరాటంలో ఎందరో తమ ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడి అసువులు బాసారని, ఈ సందర్భంగా వారందరిని స్మరిస్తూ, నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో పయనించేలా రాష్ట్ర అభివృద్ధికి, జీహెచ్ఎంసీ అభివృద్ధికి అందరం సమిష్టిగా అంకితభావంతో పని చేద్దామని, నగరాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని మేయర్ కోరారు. అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్ శానిటేషన్, వెటర్నరీ, ఎంటమాలజి కార్మికులకు పి.పి.ఈ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీలో చేపట్టిన, చేపడుతున్న హెచ్.సిటీ, ఎస్.ఆర్.డి.పి, ఎస్.ఎన్.డి.పి, డి–సిల్టింగ్, సుందరీకరణ, వాటర్ లాంగిగ్, కమ్యూనిటీ డెవలప్మెంట్, స్కిల్ డెవలప్మెంట్, పి.ఎం స్వానిధి, ఫుడ్ సేఫ్టీ, అర్బన్ బయోడైవర్సిటీ తదితర కార్యక్రమాల పై క్లుప్తంగా వివరించారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకలు

- ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు...పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేసిన నాయకులు






**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం గుండాల మండలంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఎంపీడీవో దేవేందర్ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎస్ హరికృష్ణ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ హేమవతి పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్ బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పింగిళి విజయ భాస్కర్ రెడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీ జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు వివిధ గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు జెండా ఎగురవేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నీలిమ జిల్లా కౌన్సిల్ మెంబర్ చెడ నాగయ్య ,మండల ఉపాధ్యక్షులు వెంపటి సురేష్,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మాజీ మచ్చ వివాకర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు జక్కిరెడ్డి మదన్మోహన్ రెడ్డి, మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ దోర్నం రమేష్, నవీన్ రెడ్డి,యామగాని బాలయ్య బూత్ అధ్యక్షుడు ,ముత్యం సోమయ్య,ఎర్రగుళ్ల నరసింహులు,యమగాని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు సమర్పిస్తే పరిష్కారానికి చర్యలు..



**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** భూభారతిపై తహసీల్దార్ ఎస్ హరికృష్ణ గ్రామాల్లో జరిగే భూ భారతి సదస్సులలో భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సమర్పిస్తే పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు గుండాల తహసీల్దార్ ఎస్ హరికృష్ణ గుండాల మండలంలో ఈ నెల 3 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్న భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎస్ హరికృష్ణ సూచించారు. షెడ్యూల్ వారిగా గ్రామాల్లో జరిగే సదస్సులలో భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సమర్పిస్తే పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ నెల 3న బ్రాహ్మణపల్లి, 4న పెద్ద పాడిశాల, 5న సీతారాంపురం ,6న బండ కొత్తపల్లి, 9న మరిపడిగా, 10న వెల్మజాల, 11న రామారం,12న వస్తా కొండూరు,13న అనంతారం, 16న తురకల షాపురం, 17న గంగాపురం,18న గుండాల గ్రామాల్లో సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## సంక్షేమ సారధి మంత్రి సీతక్క



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** సంక్షేమ సారధి దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించే శ్రామికురాలు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు.మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం జనారంజక పాలన కొనసాగిస్తుందని సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తోందని అన్నారు. వెనుకబడిన ములుగు జిల్లాను మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో సంక్షేమ,అభివృద్ధి పథకాలతో ప్రగతి పథంలో పయనిస్తుందన్నారు. అనంతరం ఇందిరమ్మ పక్కా గృహాలు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆమని, కారోబార్ శెట్టిపల్లి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు షేక్. మైనుద్దీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి, దూలిపాల బాలకృష్ణ,లక్కీ వెంకన్న,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కటుకూరి శేషయ్య, చెట్టుపల్లి పూలమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

## సోనియాగాంధీ చొరవతోనే ప్రత్యేక రాష్ట్రం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల బడంగ్ పేట్ వెంకటాద్రి నివాస్ కాలని, బడంగ్ పేట్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోనియా గాంధీ చొరవతోనే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యం అయ్యిందని అన్నారు. ఆనాడు యువకుల బలిదానాలు చూడలేక ఒక రాష్ట్రంలో పార్టీ నష్టపోతుందని తెలిసి కూడా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటి డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, దయాసాగర్ రెడ్డి, సుభాన్ యాదవ్, బలింగని జంగయ్య, రవికాంత్ రెడ్డి, పుట్టగల్ల జగన్, బంగారి అశోక్, నవారు మల్లారెడ్డి, అమృత నాయుడు, బొల్లాపల్లి కుమార్, విష్ణువర్ధన్ రెడ్డి, సూర్ణగంటి విజయ్, పెద్దబావి బాబు, బద్దం రాము గౌడ్, చంద్ర పాల్ రెడ్డి, మనోహర్, గిరి ముదిరాజ్, జెల్ల రమేశ్ గౌడ్, మురళి మోహన్, నరహరి గౌడ్, టేకుల సుధాకర్ రెడ్డి, ఐలమని, భాను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## బడంగ్ పేట్ లార్డ్స్ పాఠశాలలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవాలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ లోని లార్డ్స్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ తొలి విడత ఉద్యమం నుండి మలివిడత ఉద్యమం కొరకు జరిగిన పరిణామాలు దానివల్ల సాధించినటు వంటి విజయాలు, ముల్కీ నిర్ణయాలు, జెంటిల్మెన్ అగ్రిమెంట్ ఇలాంటి వాటిని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరంగా చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జరిగిన పరిణామాలు తెలంగాణ ఆవిర్భవించిన తరువాత జరిగినటువంటి అభివృద్ధి, కాళేశ్వరం ప్రాజెక్టు నుండి మిషన్ భగీరథ వరకు, 24 గంటల కరెంటు, రైతులకు ఉచిత విద్యుత్తు, రైతు బంధు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, పాఠశాల ప్రిన్సిపాల్ రామిడి సంతోష్, భానూరు శ్రీనివాస్ రెడ్డి, ఇన్చార్జి రేఖా సాగర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రైమరీ హెల్త్ సెంటర్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా చార్మినార్ క్లస్టర్ లోని ఈద్ బజార్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. అవతరణ దినోత్సవం పురస్కరించుకొని జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఠాకూర్, పద్మశ్రీ, ఏఎన్ఎం కార్యకర్తలు సిబ్బంది పాల్గొనడం జరిగినది.



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గాంధీభవన్ లో టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర టియుఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి.(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)



## పజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ ం శుభాకాంక్షలు -ఎస్పీ శరత్ చంద్ర పవార్..

**జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**

**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, జిల్లా పోలీసు కార్యాలయం నందు జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, జాతీయ గీతాలాపన చేశారు.. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి ఆయన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.. ఎందరో మహనీయుల పోరాట ఫలితంగా సాధించుకున్నదే తెలంగాణ రాష్ట్రమని, ఈ రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రజా రక్షణే ధ్యేయంగా శాంతి భద్రతల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, సిఐలు, ఆర్ఐలు, యస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు..

## బీరప్ప స్వామి కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలోని బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వంగేటి లక్ష్మీ లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, చిగిరింత పెద్ద నరసింహారెడ్డి, అరవింద్ గౌడ్, సురేష్ గౌడ్, తిమ్మని గిరేష్, కోటగిరి మురళి, కొప్పుల రాజు, ముప్పిడి ధనరాజ్ గౌడ్, జీట్ట పాండు, రితున్ రెడ్డి, అశ్విన్ రెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాముడి రామిరెడ్డి, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ సిల్వేరి సాంబశివ, మాజీ కార్పొరేటర్లు మాజీ కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



# డాక్టర్ పెద్దీస్ కంటి ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

**భువనగిరి క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** భువనగిరి పట్టణ కేంద్రంలోని విద్యానగర్ లో సోమవారం రోజు డాక్టర్ పెద్దిస్ కంటి ఆసుపత్రిని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మంచి వైద్యం అందించాలని, అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు చేసిన ఆసుపత్రి వైద్య సేవలను జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. కంటి వైద్య నిపుణులు డాక్టర్ పెద్ది సంతోష్ మాట్లాడుతూ నూతన టెక్నాలజీ తో అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తామని దీన్ని జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం డా. పెద్ది సంతోష్ ను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు,మున్సిపల్ మాజీ చైర్మన్ పోతంశెట్టిమంజుల వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్ భాష బోయిన రాజేష్, డాక్టర్ సిహెచ్ జగన్మోహన్ రావు, డాక్టర్ వి.రాజలింగం,కాంగ్రెస్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, ఆసుపత్రి ఎం డి. పెద్ది మురళి,డైరెక్టర్ పెద్ది.సుకేష్,పసుపునూరి నాగభూషణం, పసుపు నూరి మనోహర్, గడ్డం సోము చంద్, డా.



మానవ్, డాక్టర్ మోహన్, డాక్టర్ లింగా కిరణ్, డాక్టర్ విజయ్ శర్మ, డాక్టర్ కరణ్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్,డాక్టర్ సంధ్యా మేడం,సుదర్శన్ రెడ్డి, మంచాల రిషికేష్ నూనె వెంకటేష్, అశోక్, భాస్కర్, మందడి ఉపేందర్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

# సమస్యల కూపంలో మణికొండ ప్రజా సమస్యలు అధికారులకు పట్టడం లేదు

**మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ**

**గండిపేట్(క్రైం మిర్రర్):** సమస్యల కూపంలో ఉన్న మణికొండ ప్రజలను ఇబ్బందుల నుంచి కాపాడాలని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట భారత రాష్ట్ర సమితి నాయకులు శనివారం పైపులైన్ రోడ్డు సుందర్ గార్డెన్ పరిసర ప్రాంతాలలోని ప్రజలతో మమేకమై స్థానిక సమస్యల సేకరణలో చురుకుగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో గణనీయంగా జనాభా పెరిగిందన్నారు. జనవసరాలకు అనుగుణంగా తగినన్ని మరుగు దొడ్లు నిర్మించని కారణంగా మణికొండలో ప్రధాన రహదారి పైపులైన్ రోడ్డులో తిరిగే ప్రజలు సుందర్ గార్డెన్ పక్కనున్న షిర్డీ సాయి రోడ్డు నెంబర్ 1 వీధిని మూత్ర విసర్జన కోసం వాడుతున్నారన్నారు. ఈ వీధికి మూత్ర విసర్జన వీధి అని బోర్డు పెడితే బాగుంటుందన్నారు. ఇష్టానుసారంగా పెంచిన ఇంటి పన్ను విషయంలో నోటీసులు జారీ చేయనందుకు తమకు పెంచిన ఇంటి పన్నుపై కనీసం చట్టపరంగా విజ్ఞప్తి చేసుకునే అవకాశం ఇవ్వకపోవడంతో ప్రజలు తూర్పార పడుతున్నారన్నారు. రహదారి భద్రత విషయంలో సరైన



సాంకేతికత పద్దతులు పాటించకుండా తమ ఇష్టానుసార స్పీడ్ బ్రేకర్లు నిర్మించడం వల్ల ద్విచక్ర వాహనాదారులు, గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, గోరుకంటి విఠల్, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, సుమనళిని, హరి, చెరుకూరి బాలాజీ, భానుచందర్, ఆరిఫ్ మహ్మద్, యాలాల కిరణ్, షేక్ ఆరిఫ్, రాజేంద్రప్రసాద్, బుద్ధోలు బాబు, శ్రీనివాస్‌చారి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న అందెల శ్రీ రాములు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై బీరప్ప స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ బీరప్ప స్వామి వారి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు జోరాల ప్రభాకర్ మరియు రావుల మల్లేష్ కలిసి శ్రీరాములుని ఘనంగా ఆహ్వానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ సీనియర్ నాయకులు పెరాల శేఖరి, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజీ ఆచారి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు



తోట శ్రీధర్ రెడ్డి, బంగారు అనిత ప్రభాకర్, గూడెపు ఇంద్రసేన, దడిగ శంకర్, బిజెపి మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు నవారు శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం వెంకటేష్, కొంతం ప్రకాష్ రెడ్డి, సంపత్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, గుండె నాగార్జున, దొడ్డి శ్రీశైలం, క్యారగారి అరవింద్, గడ్డం గణేష్, గడ్డం మధుతేజ, మీర్పేట్ మాజీ కార్పొరేటర్లు నీలా రవి నాయక్, చెవ్వ శ్రవణ్ కుమార్, రవి నాయక్, బిజెపి సీనియర్ నాయకులు గాజుల మధు, నిమ్మల రవికాంత్ గౌడ్, అంకంగారి రవి గౌడ్, బిట్టు, మురళీధర్ రెడ్డి, బిజెపి, బీజేవైఎం నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కేసీఆర్ అలుపెరగని పోరాటంతోనే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం...!

**బీఆర్ఎస్ పార్టీ నవాబ్ పేట్ మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి...!**

**క్రైమ్ మిర్రర్ జూన్ (2)వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ఉద్యమ నేత కేసీఆర్ 14 సంవత్సరాల అలుపెరుగని పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని బీఆర్ఎస్ పార్టీ నవాబ్ పేట్ మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పరిష్కరించుకుని బీఆర్ఎస్ నవాబ్ పేట్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా 10 సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపినట్లు కొనియాడారు. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాలంలోనే భ్రష్టు పట్టించిందని విమర్శించారు.కాంగ్రెస్‌కు ఎందుకు ఓటు ఓటేశామని ప్రజల బాధపడుతున్నారని, బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.హామీల అమలులో సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని గత ప్రభుత్వ పథకాలకు కోతలు పెడుతున్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీలు నేరవేర్చినట్లుగా..తాజాగా యువతను బుట్టలో వేసుకునేందుకు 'రాజీవ్ యువ వికాసం' పథకం పేరుతో మరో డ్రామాకు తెర లేపారని మండిపడ్డారు. ఇక కాంగ్రెస్ పథకాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని..రాబోయే ఎన్నికల్లో భంగపాటు తప్పదని ఏదేవా చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు భరత్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి పోలీస్ మహేశ్వర్ రెడ్డి,రైతు సంఘం జగన్ రెడ్డి,ప్రచార కార్యదర్శి వెంకట్ రెడ్డి,ఎస్సి సెల్ అధ్యక్షులు కావలి రాజు,యువజన విభాగం అధ్యక్షులు సంతోష్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు మల్ రెడ్డి, మైనారిటీ విభాగం అధ్యక్షులు ఫిర్దోస్ ఖాన్,ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్,సోషల్ మీడియా అధ్యక్షులు తలరి శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# ఏసీపీ రవి కిరణ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు సాయిబాబా చౌదరి




**కూకట్ పల్లి, జూన్ 02 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి ఏసీపీగా ఈ.రవి కిరణ్ రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కూకట్ పల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబా చౌదరి మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్బంగా ఏసీపీ రవి కిరణ్ రెడ్డి మాట్లాడుతూ కూకట్ పల్లి జోన్ లోని ప్రజలకు ఏలాంటి సమస్యలు, ఇబ్బందులు ఉన్నా తమను సంప్రదించాలని సూచించారు.

# రూ.20 లక్షల ప్రమాద భీమా చెల్లించిన వడ్డేపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంకు

- రూ.1000 లకే రూ.20 లక్షల ప్రమాద భీమా
- ప్రతి ఖాతా దారు ప్రమాద భీమా చెల్లించండి
- ప్రమాద భీమా చెల్లించండి కుంటుంభానికి అండగా ఉండండి
- తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చీఫ్ బిజినెస్ మేనేజర్ హరీష్



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 31:** తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ప్రమాదంలో మరణించిన కుటుంబానికి రూ.20 లక్షల చెక్కును అందజేశారు బ్యాంకు అధికారులు. సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని అందూరు గ్రామానికి చెందిన నీరుడి వీరస్వామి అనే ఖాతా దారుడు వడ్డేపల్లి లొని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ప్రమాద భీమా చెల్లించాడు. వీరస్వామ రూ.1000 వడ్డేపల్లి తెలంగాణ బ్యాంకులో భీమా చెల్లించాడని బ్యాంకు అధికారులు తెలిపారు. అయితే ఇటీవల వీరస్వామ మరణించడంతొ ఆయన కుటుంబానికి బ్యాంకు అధికారులు శుక్రవారం నాడు రూ.20 లక్షల ప్రమాద భీమా చెక్కును అందించారు. అయితే ఖాతాదారులకు చీఫ్ బిజినెస్ మేనేజర్ హరీష్ ప్రమాద భీమా గురించి వివరించారు. ప్రతి ఖాతాదారు ప్రమాద భీమా చెల్లించాలని సూచించారు. భీమా చెల్లిస్తే తమ మీద ఆధారపడి ఉంటున్న కుటుంబ సభ్యులు రోడ్డున పడకుండా భీమా సొమ్ము కొంతవరకు సహాయ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ నాగమణి, ఫీల్డ్ ఆఫీసర్ అనుదీప్, క్యాషిర్ ఉమర్ అలీ ఖాన్, గ్రామ పెద్దలు శివన్న గారి హన్మంత్ రావు, మచ్చ వెంకట్ రావు, ఖాతా దారులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# మన దేశం మన రాష్ట్రం మనమందరం ఒకటే



**మునుగోడు (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ) :** నా రాష్ట్రం నా దేశం అనే అభిప్రాయం ప్రతి మనిషిలో ఉండాలి అని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొని జాతీయ జెండా ఎగరవేశారు. పోలీసులచే గౌరవ వందనం స్వీకరించి, ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ పారదర్శకంగా సమాజ సేవలో ప్రతి ఒక్కరు ముందు ఉండాలనీ, మనమంతా ఒక్కటే మనమందరం ఐక్యంగా ఉన్నామని భవిష్యత్ తరాలకు చాటి చెప్పడానికి జెండా పండుగలు చేయాలన్నారు..అందరం కలిసి పనిచేసి అభివృద్ధికి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని సాంకేతాన్ని ప్రజలకు పంపించాలని పిలుపునీచ్చారు..డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటీ నారాయణ,మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, రాష్ట్ర నాయకులు నారబోయిన రవి,మండల అధ్యక్షుడు బిమనపల్లి సైదులు,మిరియాల వెంకటేశ్వర్లు,పందుల నర్సింహ,మేకల ప్రమోద్ రెడ్డి,పాల్వాయి జితేందర్ రెడ్డి, జిట్టగోని యాదయ్య, పందుల భాస్కర్,ఆరేళ్ల సైదులు, ఎండి అన్వర్,వివిధ మండలాల మాజీ ప్రజా ప్రతినిధులు,మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

**రైతు బాగుంటేనే సమాజం బాగుంటుంది... ఎంఎల్ఏ**



మునుగోడు మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతులకు నాణ్యమైన విత్తనాల చిరు సంచల ఉచిత పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని రైతులకు చిరు సంచులను అందజేశారు.. రైతు బాగుంటేనే సమాజం బాగుంటుందని, రైతుకు ఎంత చేసినా తక్కువేనని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. మునుగోడు నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు నీరందిస్తామన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే క్రిమినల్ కేసులు పెట్టాలి అని, అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు.

**పేద ప్రజలకు ఉపయోగపడేలా నిర్మాణాలు ఉండాలి ఎమ్మెల్యే**

మునుగోడు మండలంలోని చీకటిమామిడి కొంపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లబ్ధిదారులతో కలిసి భూమి పూజ చేసి, లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీలు అందజేశారు.. ప్రజా ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్మాణాలు జరగాలన్నారు. ఇందిరమ్మ ఇల్లుల మంజూరులో నిర్మాణంలో అక్రమాలు జరిగితే చూస్తూ ఊరుకోమన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఇంటి నిర్మాణం ప్లాను లబ్ధిదారులకు ఉన్న స్థలాల ఆధారంగా వారికి శాశ్వతంగా ఉపయోగపడే విధంగా ఉండాలని అధికారులకు సూచించారు..ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ధోటి నారాయణ,డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,ఎండి హైమద్,వ్యవసాయ శాఖ ఏడిఏ వేణుగోపాల్, మానిటరింగ్ అధికారి డాక్టర్ లక్ష్మీ పూజ, మునుగోడు వ్యవసాయ అధికారి పద్మజ,ఇంచార్జీ ఎంపీడీవో విజయభాస్కర్ ,ఇన్చార్జి తహశీల్దార్ నరేష్ ,ఎంపీఓ స్వరూపరాణి, గృహనిర్మాణశాఖ అధికారులు స్థానిక నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

క్రైమ్ మిర్రర్

మంగళవారం 3 -06-2025

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

**వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షులు నలజాల శ్రీనివాసరావు**

**కోదాడ జూన్ 02 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యలయం నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భా దినోత్సవ సందర్భంగా సంఘం కార్యాలయం నందు సంఘం గౌర అధ్యక్షులు అయిన నలజాల శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగరేసినారు. ఈ సందర్భంగ వారు పమాట్లడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు, రైతులకు సంఘ సభ్యులకు మరియు యర్రవరం ,రామలక్ష్మీపురం, భీక్యా తండ రైతుల అందరికి శు భాకాంక్షలు తెలియజేసిన్నారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తరువాత రాష్ట్ర రైతాంగం వ్యవసాయాన్ని ఒక పండుగ లాగ పని చేస్తూ దేశంలోని తెలంగాణ రాష్ట్ర ఓరి పండించే రాష్ట్రాలలో దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి చేరుకున్నదని ఆయన వ్యక్తం చేసినారు రైతాంగానికి 24 గంటలు కరెంట్ ఉచితంగా ఇస్తూ ఎక్కడ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేసి ఘనత గూడ కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుంది అదేవిధంగా రైతు భరోసా ఇస్తూ గింజను రైతుల నుండి కొనుగోలు చేస్తూ మద్దతు ధర చెల్లిస్తూ రైతాంగానికి ఎంతో ఈ తెలంగాణ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం మేలు చేస్తూ ఉన్నదని ఆయన తెలిపారు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మ ప్రభుత్వం చేస్తూ ముందుకు పోతా ఉన్నదని తెలియజేసినారు అదేవిధంగా మా సంఘ పరిధిలో





ఇప్పటివరకు మా రైతులకు దగ్గర రెండు కోట్ల 80 లక్షల రూపాయలు రుణమాఫీ జరిగిందని ఆయన తెలియజేశారు అదేవిధంగా రైతులకు సంఘ సభ్యులకు గోల్డ్ లోన్స్ తక్కువ వడ్డీ రేటుకు అందిస్తూ ఉన్నామని తెలియజేసినారు అదేవిధంగా రైతులు కావాల్సినటువంటి ఎరువుల విషయంలో ఎలాంటి కొరత లేకుండా మా సంఘ పరిధిలోని రైతులకు అందిస్తూ ఉన్నామని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు ముందు ముందు ఎన్నో కార్యక్రమాలు రైతులకు చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేసినారు ఇట్టి కార్యక్రమంలో సంఘం ఉధ్యక్షులు కొప్పుల సుబ్బాష్ రెడ్డి మరియు సంఘ డైరెక్టర్ మండాది శీను , అన్నెం రవీందర్ రెడ్డి, గుగులోతు రవి , వల్లెపు సుదర్శన్ సంఘ రైతులు సంఘ కార్యదర్శి హుస్సేన్ సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో సత్తా చాటిన రేస్ కళాశాల

**జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులు.**

**కోదాడ జూన్ 02 ( క్రైమ్ మిర్రర్ ):** జాతీయస్థాయి ఐఐటి కళాశాలలో ఇంజనీరింగ్ కోర్సుల ప్రవేశాల కొరకై మే నెలలో నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్ ఎంట్రన్స్ ఫలితాలను సోమవారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసింది. ఈ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించారు. కేటగిరి వారిగా ఇస్లావత్ ఉత్తేజ్ 988వ ర్యాంక్, పి .వంశీ 3110 వ ర్యాంక్, పి.సూర్యప్రకాష్ 3277, సయ్యద్ హుజైఫా 4477 ర్యాంకుల సాధించి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి ర్యాంకులు సాధించిన విద్యార్థులను మరియు తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వసంత వెంక రెడ్డి మాట్లాడుతూ.... దేశంలో పేరొందిన 23 ఐఐటి కళాశాలలో ప్రతి ఏడాది రేస్ విద్యార్థులు వివిధ కోర్సులలో ఇంజనీరింగ్ సీట్లు పొందుతున్నారు. ఈ ఏడాది అడ్వాన్స్



ఫలితాలలో 10 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడం అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన కార్పొరేట్ విద్యను రేస్ కళాశాల అందిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, జూన్ 02 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగూడా లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, ఉపాధ్యాయులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, జి.ప్రభాకర్, పోశెట్టిగౌడ్, షౌకత్ అలీ మున్నా, సంగమేష్,



అగ్రవాసు, ఫారూఖ్, ఖలీమ్, మహేష్, బషీర్, రాజుగౌడ్, రాజ్యలక్ష్మి, అరుణ, సౌందర్య, షేక్ బీబీ, పుట్టం దేవి, వల్లి రమణ, జబీన్, సరిత పాఠశాల సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. నరసింహులు, ఏ ఏ పీ సి చైర్మన్ లక్ష్మీ, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుందర్ రావు, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# పండ్ల మార్కెట్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**క్రైమ్ మిర్రర్, ఇబ్రహీంపట్నం :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయం ఆవరణలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన అమరులను స్మరించుకున్నారు. “తెలంగాణా కోసం త్యాగాలు చేసిన అమరుల ఆశయాన్ని సాకారం చేసేందుకు మనందరం రాష్ట్ర పునర్నిర్మాణంలో సమిష్టిగా కృషి చేయాలి” అంటూ ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్‌తో పాటు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్. భాస్కర చారి, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్. శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు అంజయ్య, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

**కోదాడ జూన్ 02 క్రైమ్ మిర్రర్ :** కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో తెలంగాణ ఆవిర్భ వేడుకలు ఘనంగా నిర్వహించినారు. శ్రీ సోనియాగాంధీ చొరవతోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని తెలంగాణ రాష్ట్ర ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ సోనియా గాంధీ గారు తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని. కాంగ్రెస్ పార్టీ గ్రామ పెద్దలుమాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇర్ల సీతారాం రెడ్డి గారు మండల ఉపాధ్యక్షులు. గ్రామ శాఖ ఉపాధ్యక్షులు. బండి చిన కోటయ్య, %ు% అంచురి శ్రీధర్ రెడ్డి. సింగారెడ్డి హిమ బిందు సుమన్ రెడ్డి. ఇర్ల నారపరెడ్డి. పాపిశెట్టి సత్యం. ఇర్ల లక్ష్మారెడ్డి. కసాని సత్యం. కొండ నరసింహారావు. కొండ చెనయ్య. %వీ% మదర్. %ఖ% నాగరాజ్. %ఎ% వెంకటేశ్వర్లు.%హాం% మౌలానా. %జు% శశి రెడ్డి. %శూ% నాగేశ్వరరావు. %జీ% రాము. %ణ% శ్రీనివాసరెడ్డి. %+% కరుణాకర్ రెడ్డి.%ఖ% శ్రీను. %హాని% మన్సూర్ లొల్లి.%ఖ% వెంకన్న. బి రవి. బి సైదులు. బి మీరా. పి బుచ్చాలు. బి సత్యం. %ఖ% వీరబాబు. బి దుర్గయ్య. మౌలానా. %వీ% నాగిరెడ్డి. %శూ% చెన్నారెడ్డి. ఖాదర్. %ఖ% సత్యం. బి ప్రసాద్. %+% వెంకన్న. %+% వెంకటేశ్వర్లు. పి నాగరాజ్. పి కిషోర్. %హాని% జానీ పాషా. %హాని% జానీ. తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు లేకపోవడంతో గర్భిణీస్త్రీకి నర్స్, ఏఎన్ఎం ప్రసవం

**వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఒక నిండు ప్రాణం పోయింది**

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, జూన్ 02 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఒక నిండు ప్రాణం పోయిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు.డాక్టర్లు లేకపోవడంతో గర్భిణీస్త్రీకి నర్స్, ఏఎన్ఎం ప్రసవం చేశారని వైద్యం వికటించడంతో తల్లి పుట్టిన శిశు మృతి చెందడం బాధాకరమైన విషయం అని అన్నారు. బాలానగర్ ప్రాథమిక వైద్యశాలలో బాధితురాలు కుటుంబ సభ్యులను కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యం వల్లే తల్లి బిడ్డ చనిపోయారంటూ కుటుంబ సభ్యుల ఆవేదన చెందారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతినెల 90 డెలివరీలు చేసేవారు అని డెలివరీ అయిన తల్లికి కెసిఆర్ కిట్ అందిస్తే దానిని కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించారని తెలిపారు.కూకట్ పల్లిలో ప్రభుత్వ ఆసుపత్రులు చిన్నగా ఉండటం వల్ల పేషెంట్లు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ కు వివరించాం అని, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో కె.పి.హెచ్.బి కాలనీలో వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేశాంమని, 36 కోట్ల రూపాయలతో వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేశాంమని అన్నారు. టెండర్ల ప్రక్రియ ముగించిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవట్లేదు గుర్తు చేశారు.



బాలానగర్, కె.పి.హెచ్.బి కాలనీలో నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణాలు చేపట్టాలని పలుమార్లు కలెక్టర్ ని కోరినా పట్టించుకోలేదు అని అన్నారు. సరి అయిన వైద్య సదుపాయాలు, డాక్టర్లు లేక కలెక్టర్ నిర్లక్ష్యం వల్ల తల్లిబిడ్డ చనిపోయారు అని అన్నారు. తల్లి బిడ్డ చావుకు కారణంగా కలెక్టర్ బాధ్యత వహించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు. చనిపోయిన కుటుంబ సభ్యులకు 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాల సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేసింది కేసీఆర్

**దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా**

**తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది**

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, జూన్ 02 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవము సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాలానగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రాణాలకు తెగించి ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సంకల్ప బలమే ఆయుధంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా పదేళ్ల తన పరిపాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దారని, అన్ని రంగాల్లోని కూడా దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది అనడంలో అతిశయోక్తి లేదని అన్నారు. ఇందుకు కెసిఆర్ శాంతిభద్రతల విషయంలో కానీ, నీటి ప్రాజెక్టులు, ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాలు ఇలా అన్ని రంగాల్లోని రాష్ట్రాన్ని ముందుకు నడిపిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవము సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, నాయకులు కార్యకర్తలు, మహిళ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అన్ని ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీ

**నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం**

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, జూన్ 02 (క్రైమ్ మిర్రర్) :** నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లో ఆయన స్థానిక నాయకులు సదస్సు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల స్వప్నం సాకారం అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ చొరవే కారణమన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది తెచ్చింది కాంగ్రెస్సే అన్నారు. అందుకు కృతజ్ఞత గానే కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు గెలిపించారన్నారు. ఇక్కడ ప్రజల ఆకాంక్షల మీదకే రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి



నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ఎ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి



**పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షులు చంద్ర రెడ్డి**

**కూకట్ పల్లి, జూన్ 02 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను సైతం అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బస్తీలోని రోడ్ నెంబర్ 1 మధ్య రోడ్ లో జాతీయ పతాకాన్ని చంద్ర రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ అమరవీరులకు త్యాగాలను స్మరించుకుంటూ జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, టెంపుల్ చైర్మన్ పి. ధర్మారావు, ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, తాటి కిరణ్, బాల్ రెడ్డి, కనకా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాండు గౌడ్, జాల శంకర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నిరంజన్, రాజిరెడ్డి, జి శంకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, జె వెంకటరెడ్డి, రహీం, రాజు, కె.అరుణ, లక్ష్మి, మణెమ్మ, బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలను మరవద్దు



**కేసీఆర్ నగర్ 93 బ్లాక్ అధ్యక్షుడు జయ్ కుమార్ గుప్తా**

**కూకట్ పల్లి, జూన్ 02 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో తమ ప్రాణాలను సైతం కోల్పోయిన అమరవీరుల త్యాగాలను ఎన్నటికీ మరువవద్దని కొల్లూరు లోని కేసీఆర్ నగర్ లో గల 93 బ్లాక్ అధ్యక్షుడు ఎల్లకొండ జయకుమార్ గుప్తా తెలిపారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం లో భాగంగా 93 బ్లాక్ లో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని బ్లాక్ సభ్యులతో కలిసి జయ కుమార్ ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత అధికార, ప్రతిపక్ష నేతలపై ఉందని తెలిపారు. రాష్ట్ర సాధనలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డ పై ఉందని జయకుమార్ తెలిపారు. కార్యక్రమంలో 93 బ్లాక్ కు చెందిన ఫ్లాట్ ఓనర్స్, వివిధ పార్టీల నేతలు, మహిళలు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రం సాధన కోసం బలిదానమైన అమరుల త్యాగాలను మరువలేము

**పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి**

**కూకట్ పల్లి, జూన్ 02 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం బరిధానమైన అమరుల త్యాగాలను మరవలేమని పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం శ్రీ భవాని భవన్ నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్, ఆస్బెస్టాస్ కమాన్ వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవానికి పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది అమరుల త్యాగ ఫలమే నేడు మనము అనుభవిస్తున్నాం అని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేసుకున్న అమరుల త్యాగాలను స్మరించుకునే రోజు అని అదేవిధంగా అమరుల త్యాగాల ఫలితం తో సాధించిన తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న ప్రతి ప్రజానీకానికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు నాగప్ప, అధ్యక్షుడు బాలయ్య, రెడ్డి సంక్షేమ సంఘం చైర్మన్ గడ్డం రాజేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ కార్ల తిరుపతి రెడ్డి, కోశాధికారి చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, వెంకట రెడ్డి, కృష్ణా రెడ్డి, ఎం డి యూసుఫ్, ఎల్లా రెడ్డి, ఆరోగ్యం, వేణు, సుధాకర్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించిన బండి రమేష్

**కూకట్ పల్లి, జూన్ 02 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. కూకట్ పల్లి డివిజన్ దయారుగుడా, ప్రగతినగర్ లలో కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జి బండి రమేష్, గోట్టిముక్కల వెంకటేశ్వర రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసి నియోజకవర్గం ప్రజలకు, రాష్ట్ర ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, సీనియర్ నాయకులు గొట్టిముక్కల దేశాల్, పుష్పరెడ్డి, తూము వేణు, మేకల సుదర్శన్, సంజీవరావు, అనిల్ కుమార్, బొట్టు రాజు, బచ్చలి రవి, గోవింద్ గౌడ్, కావేటి నాగార్జున, శివాచౌదరి, మాచర్ల విష్ణు, శివకుమార్, శంకర్, పోసాల రాజు, కృష్ణవేణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి అమరుడైన అమరవీరులకు జోహార్లు

**తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్**



**కూకట్ పల్లి, జూన్ 02 (క్రైమ్ మిర్రర్) :** ఆంధ్ర వలస పాలన ను వ్యతిరేకించి తొలి దశ ఉద్యమం నుండి మలిదశ ఉద్యమం వరకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసి అమరులైన అమరవీరులందరికి ఎన్ ఎస్ యు ఐ తరుపున ఉద్యమ జోహార్లు తెలియజేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల అన్నారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ మలి దశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసపడుతున్న సమయంలో 1200 మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలు చూసి చలించిపోయి తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం అయినటువంటి ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియమ్మ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు. అమరుల త్యాగాల పై ఏర్పడ్డ తెలంగాణ 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో అన్యాయానికి గురి అయ్యిందని అన్నారు. సాధించుకున్న తెలంగాణలో కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే లబ్ది పొందిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఈ ప్రజా ప్రభుత్వం లో అమరుల ఆశయాలను ఖచ్చితంగా నెరవేర్చి దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దే భాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్నారు అని అన్నారు. ఆకలితో అయినా చస్తాం గాని ఈ అవమానాలు, ఆధిపత్యాన్ని మేము భరించలేం అని సాధించుకున్న తెలంగాణ కానీ స్వరాష్ట్రం సాధించామనే సంతోషం కరువైందని అన్నారు. గత పదేళ్ళు అదే నియంత రాచరిక పోకడలను భరించామని, అసలైన స్వేచ్ఛ తెలంగాణను సాధించుకున్నాం, దొరపాలన నుండి విముక్తి పొందామని అన్నారు.

# బాటసింగారం పండ్ల మార్కెట్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**ఎల్బీనగర్, క్రైమ్ మిర్రర్:** జాతీయ జెండాను ఆవిష్కరించిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి. జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. అమరుల ఆశయ సాధన కోసం అందరం తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో పునరంకితమవుదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్.భాస్కర చారి, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్.శ్రీనివాస్, పాలకవర్గం సభ్యులు అంజయ్య, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీం తో పాటు మార్కెట్ ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఘనంగా ట్రాఫిక్ సిఐ ముత్తు యాదవ్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలియజేసిన జర్నలిస్టులు**

**కూకట్ పల్లి, జూన్ 02 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ ముత్తు యాదవ్ పుట్టినరోజు సందర్భంగా కూకట్ పల్లి జర్నలిస్టులు మర్యాదపూర్వ కలిసి పూలే బొకే అందించి, శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరమేష్, నాగరాజు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్, రాజు యాదవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ఆఫీసు నందు జెండా ఆవిష్కరణ కార్యక్రమం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపల్ పరిధిలో ఎంపీడీవో ఆఫీసు నందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం మండల పరిషత్ చిట్యాల కార్యాలయం నందు ఎస్పి జయలక్ష్మి జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమం లో జీ. మనో హర్, పంచాయతీరాజ్ ఏఈ కే సందీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి...!

**క్రైమ్ మిర్రర్ జూన్ (2) వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** భూభారతి చట్టం 2025 అమలులో భాగంగా జూన్ 3వ తేదీ నుండి 19వ తేదీ వరకు మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని,ఈ సదస్సులను రైతులు, భూ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని నవాబ్ పేట్ తహశీల్దార్ బుచ్చయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెవెన్యూ సదస్సులో భూ యజమానులు రైతులు తమ భూమి రికార్డుల యందు ఏమైనా తప్పులు ఉన్న లేదా అర్హత ఉండి రెవెన్యూ రికార్డుల యందు పేర్లు నమోదు కాకపోయినా,ఏ ఇతర భూ సమస్యలున్న ఈ నెల 3 నుంచి నిర్వహించే రెవెన్యూ సదస్సులో రైతుల సమస్యల పరిష్కారం కోసం గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకుంటే వాటిని పరిశీలించి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



**సదస్సులు ఇలా !**

3వ తేదీన దత్తాపూర్,నవాబ్ పేట్ 4వ తేదీన వట్టిమీనేపల్లి, యావపూర్, 5న పులు మామిడి, అక్నాపూర్,6న లింగంపల్లి, అత్తాపూర్, 9న మీనేపల్లికలాన్ పూలపల్లి 10న గంగ్యాడ, మాదారం, 11న గుబ్బడిపత్తేపూర్, కడిచెర్ల,12న ముబారక్ పూర్, కొజ్జావ నంపల్లి,13న మాదిరెడ్డిపల్లి ఆర్కతల,16న చిట్టిగిద్ద 17న ఎల్లకొండ,18న చించల్ పేట్,19న ఎక్ మామిడి గ్రామపంచాయితిలో జరగనున్నట్లుగా తెలిపారు.

# కార్పొరేషన్ అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రెడ్డిచే జాతీయ పతాకాన్ని అవిష్కరిచారు. 100 రోజుల కార్యాచరణ అవగాహన ర్యాలి, ప్రతిజ్ఞ తదుపరి డ్వాక్ర మహిళలచే ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ప్రారంభించనైనది. ఈ కార్యక్రమంలో ఏఎంసి శ్యామ్ సుందర్, డిఈ వెంకన్న, కార్యాలయ మేనేజర్ నాగేశ్వర్ రావు, శానిటరి ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిరి, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గోన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి...!



**కాంగ్రెస్ పార్టీ నవాబ్ పేట్ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య...!**

**ఘనంగా పార్టీ కార్యాలయం ముందు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...!**

**క్రైమ్ మిర్రర్ / జూన్ (2) వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నవాబ్ పేట్ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య అన్నారు.సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు జాతీయ జెండాను మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పణ చేసారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీకి ఈ సందర్భంగా అధ్యక్షులు వేంకటయ్య కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే దిశగా ముందుకు సాగుతుందని,రాబోయే మూడు నాలుగు సంవత్సరాలలో దేశంలో రాష్ట్రాన్ని ముందు వరుసలో కాంగ్రెస్ ఉంచుతుందాన్నీ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి,కొండల యాదవ్,ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,శివ ప్రసాద్,బీసీ సెల్ అధ్యక్షులు జూలకంటి శ్రీధర్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గణపురం ప్రసాద్,కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కర్ణం రఘు, బాల్ రెడ్డి, కృష్ణారెడ్డి ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి శేఖర్, నాయకులు సంగమేశ్వర్, అశోక్, యాదగిర, మల్కయ్య, వెంకటేష్, రాజు, శ్రీనివాస్, గోవింద్ రెడ్డి, కుమార్, యాదయ్య పరమేష్, కుమార్, దశరథ్ పాల్గొన్నారు.



# బాధ్యతలు చేపట్టిన 2 రోజులకే మండలం పై దృష్టి పెట్టిన తహసీల్దార్...!

**భూ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి...!**

**రైతులకు మెరుగైన సేవలు అందించాలి...!**

**గ్రామాల్లోని ప్రతి సమాచారం తహసీల్దార్ సిబ్బంది వద్ద పక్కాగా ఉండాలి...!**

**నవాబ్ పేట్ తహసీల్దార్ బుచ్చయ్య...!**

**కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం...!**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** బాధ్యతలు చేపట్టిన రెండు రోజులకే నవాబ్ పేట్ తహసీల్దార్ బుచ్చయ్య గతంలో మాదిరిగానే మండల రెవిన్యూ సమస్యల పై దృష్టి పెట్టారు.అందులో భాగంగానే సోమవారం తహసీల్దార్ కార్యాలయం సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం భూ సమస్య పై ద్రుష్టి పెట్టిందని చెప్పారు.రెవిన్యూ సదస్సుల్లో రైతుల నుంచి వచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపేలా కృషి చేయాలని అన్నారు.ప్రజల నుంచి వచ్చే సమస్యలు మండల స్థాయిలో వీలైనంత వరకు పరిష్కారం కావాల్సిందేనని స్పష్టం చేశారు. సమస్యలపై ముఖ్యంగా భూ సమస్యల పట్ల క్షుణ్ణంగా విచారణ చేయాలని సిబ్బందిని ఆదేశించారు.మండలం రాభోయేది వర్షకాలం కావడంతో ఎలాంటి విపత్తులైన, ఇతర సమస్యలైన ముందుగా గుర్తించేలా మీ సేవలు ఉండాలని తెలిపారు.ఖచ్చితంగా ప్రతీ ఒక్క రెవిన్యూ కార్యాలయ సిబ్బందికి గ్రామ స్థాయి సమాచారం పక్కాగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత,ఆర్ఐలు,సిబ్బంది, పాల్గొన్నారు.

# ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరం...

**దేవరకొండ సి ఐ నర్సింహులు...**

**కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమంలో దేవరకొండ సీఐ నర్సింహులు...**

**దేవరకొండ టౌన్ జూన్ 02 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో సోమవారం దేవరకొండ పట్టణంలోని బంజారా భవన్ వేదికగా కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ బెల్ట్ ,గ్రేడింగ్ టెస్ట్ లో సుమారు 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దేవరకొండ పట్టణ సిఐ నరసింహులు ప్రతిభ కనబర్చిన నలుగురు విద్యార్థులు జోషిత, అస్మిత, చిన్మయి, రూప లకు బ్లాక్ బెల్ట్ ప్రధానం చేశారు.మిగిలిన విద్యార్థులకు వివిధ కలర్ బెల్ట్స్ నుఅందజేశారు. ఈ సందర్భంగా సిఐ నరసింహులు మాట్లాడుతూ... ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని కరాటే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా నేర్చుకోవాలని, కరాటే నేర్చుకోవడం వలన మానసికంగా శారీరకంగా ఎంతో దృఢంగా తయారవుతారని,తమను తాము రక్షించు కోవడమే గాక ఇతరులను కూడా ఆపద సమయంలో రక్షించ గలుగుతారని సీఐ అన్నారు.అందరూ కరాటే నేర్చుకోవాలని విధిగా సూచించారు.ఈ కార్యక్రమంలో ఇండి యా చిఫ్ రవీందర్, ఎగ్జామినర్గా గోపి నాయక్, ఉపాధ్యాయులు బాలరాజు, సీనియర్ మాస్టర్ లచ్చిరాం, నవీన, లక్పతి,సోమ్లా, అభినవ్,విద్యార్థుల పాల్గొన్నారు.



# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్)::** మర్రిగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలలో భాగంగా, మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు జాతీయ జెండాను, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ ఆవిష్కరించారు.. మర్రిగూడ మండలంలోని మర్రిగూడ చౌరస్తాలో తెలంగాణ అమరవీరుల స్థూపానికి ఆయన పుష్పాంజలి ఘటించి, జ్యోతిని వెలిగించి ఘననివాళి అర్పించారు.. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారికి ఘన నివాళి అర్పించేందుకు నేడు తెలంగాణ అమరవీరుల స్థూపం నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు సాగిన ర్యాలీని విజయవంతం చేసినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, శ్రేణులకు, ఆయన అభినందనలు తెలిపారు... ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రక%శీ%టించిన విధంగా, జూన్ 2న, తెలంగాణ అవతరణ దినోత్సవ, ఉత్సవాలలో భాగంగా మర్రిగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు, నివాలులు అర్పించారు.. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల అధ్యక్షులు రాందాసు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్ రావు, మాజీ సర్పంచ్ లు,జంగిలి రవి, వెన్నమళ్ళ నర్సింహా, ఐతపాక జంగయ్య, మారనేని లూర్థయ్య, కొట్టం రమేష్ యాదవ్, కుంభం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు వెంకటంపేట బాలయ్య, గ్రామశాఖ అధ్యక్షులు, కోలుకులపల్లి శంకర్, ఎరుకొండ రాము, మండల నాయకులు, రావుల రాములు, మారనేని ప్రశాంత్, ఎలిమినేటి సత్తిరెడ్డి, అశ్వక్, సిలువేరు యాదయ్య, చాపల రవి యాదవ్, ఎడ్ల మల్లేష్ యాదవ్, మెండే లింగయ్య యాదవ్, గోపిశెట్టి వెంకటేష్, కొట్టం శ్రీనివాస్ యాదవ్, సిలువేరు యాదయ్య, మాధగోని మహేష్, ఎస్సి సెల్ కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ ఉపధ్యక్షులు ఉడుతల లవ కుమార్, గ్యార వెంకటేష్, రామావత్ శ్రీనునాయక్, మారగోని సుధీర్, తదితరులు పాల్గొన్నారు..







# పదవ తరగతి మండల టాపర్ జునైరా మహావీష్ కు సైకిల్ బహుమతిగా అందించి సత్కరించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి**

**చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన విద్యార్థి జునైరా మహావిష్**

**పదవ తరగతి ఫలితాల్లో 544 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచిన విద్యార్థిని**





**సంస్థాన్ నారాయణపుర్, జూన్ 02( క్రైమ్ మిర్రర్ ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చదువుతున్న జునైరా మహావిష్ ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 544 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచి చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించింది. మండల టాపర్ గా నిలిచిన జునైరా మహావిష్ ను యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు , శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తో కలిసి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సత్కరించి సైకిల్ ని బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి చిన్నతనంలోనే తల్లిని కోల్పోయినా కూడా కష్టపడి చదువుకొని మండల టాపర్ గా నిలిచి అందరికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. భవిష్యత్తులో కూడా విద్యార్థినికి అండగా ఉంటానని తెలిపారు. మండల కేంద్రానికి చెందిన జునైరా మహావిష్ తండ్రి ఖాజా అమానొద్దీన్ వృత్తిరీత్యా చిన్న కిరాణా షాపు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. అమానొద్దీన్ కు నలుగురు కుమార్తెలు.పెద్ద కూతురైన జునేరా మహావిష్ తల్లి మరణించడంతో తనకంటే చిన్నవారైన ముగ్గురు చెల్లెళ్ళకు తల్లిలేని లోటును తీర్చుకుంటూ,కష్టపడి చదువుకొని పదవ తరగతిలో 600/544 మార్కులు సాధించి టాపర్ గా నిలిచింది.మండల టాపర్ గా నిలిచి కలెక్టర్ చేతుల మీదుగా సైకిల్ ని బహుమతి గా అందుకున్న విద్యార్థిని గ్రామస్తులు ,కుటుంబ సభ్యులు అభినందించారు.

# తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** తెలంగాణ జన సమితి పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది . ఎన్నో పోరాటాలు ఆత్మబలిదానాల తో సాధించుకున్న తెలంగాణ ను కేసిఆర్ తమ కుటుంబ స్వార్థం కోసం పది సంవత్సరాలు నిరంకుశంగా పాలించి ప్రజా ఉద్యమాలను ప్రజాస్వామిక వాదులను కేసిఆర్ వికృత శ్రేష్టల మూలంగా తెలంగాణ ఉద్యమకారులు ఏకమై కాంగ్రెస్ పార్టీని గెలిపించారు . దేశంలో సుదీర్ఘ కాలం పాటు జరిగిన తెలంగాణ ఉద్యమం శాంతియుతంగా జరిగినప్పటికీ 1200 మంది విద్యార్థులు ఆత్మబలిదానానికి పాల్పడ్డారు సోనియా గాంధీ చొరవ ప్రొ" కోదండరాం ప్రాతినిధ్యం మూలంగా జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణను సాధించుకోవడం జరిగింది . ఈ తెలంగాణను కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ప్రగతి అభివృద్ధి ఏకకాలంలో పరుగులు పెట్టిస్తున్న రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మా పార్టీ బలపరుస్తుంది ఇదే క్రమంలో ఆత్మ గౌరవ పోరాటం పోరాటానికి వేదికైనా తెలంగాణ జన సమితిలో నికార్సైన తెలంగాణ ఉద్యమకారులు పనిచేస్తున్నారు . రాష్ట్ర నలుమూలల ఉన్న జిల్లాలలో అన్ని కమిటీలు వేసుకొని ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో పార్టీని బలోపేతం చేసుకొని కేసిఆర్ దుష్టపాలనను అభివృద్ధి నిరోధకాన్ని ప్రజలందరికీ వివరించి ఉద్యమాల ఊపిరిగా తెలంగాణ జన సమితి పార్టీ పనిచేస్తుంది . జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇన్చార్జ్ గోపగాని శంకర్రావు , జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్ , నగర నాయకులు దేవిడ్ , ఎస్టీ సెల్ జిల్లా



నాయకులు బానోత్ ప్రసాద్ , జిల్లా నాయకులు తిప్పర్తి రామాచారి , నాయకులు టీ మురళి , గద్దం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు .